AP 4PG 30  03  2025 SUNDAY qxp_Layout 1  29-03-2025  10:51 PM  Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 30 మార్చి 2025

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

కూడేరు, మార్చి 29 (అనంత ప్రభ)

కూడేరు మండలం నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, ఆదేశాల మేరకు స్థానిక మండల కేంద్రంలోని కలగళ్ల రోడ్డు నందు ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా కట్ట దగ్గర మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్,చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్ల లను పంచారు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీనాయకులు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 1982 మార్చి29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందిన నాయకుడు, తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారు. అటు రాజకీయరంగాల్లో కాకుండా వెండితెరపై రాముడిగా, కృష్ణుడిగా, వెంకటేశ్వరడిగా, రాజకు మారుడిగా,వివిధ పాత్రల్లో అగ్ర కథానాయకుడిగా ప్రజల్లో తగిన గుర్తింపు దగ్గ నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. టిడిపి అధికారంలోకి రాగా నే ఇల్లు లేని నిరుపేదలకు ఎన్టీఆర్ పక్కా గృహాన్ని చేపట్టారు.అంతేకాకుండా అన్న నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలె దేశానికి మార్గదర్శక నిలుస్తున్నాయని గుర్తు చేశారు, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల కోసం గురుకుల వసతిగృహాలు, మండలాల వ్యవస్థ, స్థానికసంస్థల్లో 33 శాతం, రిజర్వేషన్ తో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేకంగా అభివృద్ధ వైపు అడుగులు వేయడానికి కృషి చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని



వారు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ, గాయత్రి, కూడేరు మాజీ సింగల్ విండో డైరెక్టర్లు బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్,నారాయణ స్వామి, మాజీ ఎంపీటీసీ భర్త మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, అంకె ఎర్రి స్వామి,కూడేరు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు అరవకూరు ప్రసాద్, గొల్ల వెంకటేష్ యాదవ్, బొమ్మినేని శ్రీధర్ నాయుడు, ఎద్దుల సుధాకర్ నాయుడు, అరవకూరు పుట్టా నరేష్, రాయమ్మల వెంకటేష్, నాగరాజు, ఎద్దుల ఈశ్వరయ్య, జయపురం మర్రిస్వామి,ఆర్ వెంకటేశు,అంకె బీమా, ఎడమల ధనుంజయ, అంకేసంగప్ప, చిన్ని వీరప్ప, దాసరి శ్రీరాములు, కందారి పరమేశు, మద్దినేని నాయుడు, కాంట్రాక్టర్ రామచంద్రాపురం వెంకటప్ప, గ్యాస్ శివ, కొడిమి మలోబులు, అంకే రమేష్, అమిద్యాల రాము, మంగళ రామంజి, చిన్న ఈశ్వరయ్య, మండల రామాంజనేయులు, కొర్రకోడు కుంటన్న, సద్దానప్ప,బాట ఈశ్వరయ్య, జగదీష్, శివమూర్తి, చంద్ర,హరి తదితరులు తెదేపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న మానవ సంబంధాలు



యాడికి, మార్చి 29 (అనంత ప్రభ)

ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలు కనుమరుగవుతున్నాయి. ఒకప్పుడు కుటుంబంలో ఎవరికైనా సమస్య వస్తే వెంటనే ఆ కుటుంబ సభ్యులు అందరూ మేమున్నామని భరోసాగా నిలిచేవారు, కానీ ఈ సంబంధాలు ప్రస్తుత సమాజంలో కనిపించకుండా పోతున్నాయి. జీవితాంతం తోడుంటామని ప్రమాణం చేసి పెళ్లి చేసుకున్న భార్యాభర్తల మధ్య సఖ్యతలు ఉండడం లేదు, అలాగే సోదరుల మధ్య ఆస్తి తగాదాలు జరిగి దాడులు కూడా చేసుకుని కేసులు పెట్టుకుంటున్నారు, తల్లిదండ్రులు ఆస్తులు రాసి ఇవ్వలేదని కొందరు, ఆస్తులు రాయించుకొని కూడా తల్లితండ్రులను ఇంట్లో నుంచి గెంటేస్తున్నారు, స్నేహమంటే ప్రాణం ఇవ్వాల్సిన మిత్రులే మోసాలు చేసుకునే స్థాయికి ప్రస్తుత సమాజం తయారవుతున్నది, మానవ సంబంధాల పేరుతో మనిషన్నవాడు మాయమవుతున్నాడు, అందరూ బాగుంటేనే సమాజం బాగుంటుంది అన్న ధోరణి నుంచి, నా కుటుంబం బాగుంటే చాలనే ధోరణితో జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే చివరికి తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్క చెల్లెలు సైతం దూరం చేసుకుంటున్నారు. ఒకప్పుడు పక్కింట్లో పెళ్లంటే ఆ వీధిలో ఉన్న వారందరూ తలో చేయి వేసి ఇంట్లో మనుషుల మాదిరిగా పనులు చేసేవారు, ఇప్పుడు అయిన వారు కూడా చుట్టపు చూపుగా వస్తున్నారు, గతంలో ఇంట్లో ఎవరైనా చనిపోతే పక్కింటి వారే ఆ కుటుంబానికి అవసరమైన ఏర్పాట్లు చేసేవారు, ఇప్పుడు అపార్ట్మెంట్లలో అద్దె ఇళ్లలో సైతం మృతదేహాన్ని ఉండనీయని పరిస్థితులు నెలకొన్నాయి, ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం చిన్న కుటుంబాలు ఏర్పడడం, చిన్నతనంలో పిల్లలను హాస్టల్లో, వృద్ధాప్యంలో పెద్దలను ఆశ్రమంలో ఉంచడంతో కుటుంబ విలువలు తగ్గిపోతున్నాయి. గతంలో పండుగలు వస్తే బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకునేవారు, కానీ సాంకేతికత పెరిగే కొద్దీ కుటుంబ సభ్యులు కూడా కలసి పండుగలు జరుపుకునే స్థాయికి ఉండడం లేదు, ఉన్నత చదువుల పేరుతో ఆధునికత సంతరించుకోవడంతో ఎవరికి వారే అన్న రీతిలో సమాజంలో జీవిస్తున్నారు, వ్యక్తి ఎంత సేపు ఆర్థిక సంబంధాల కొరకు మాత్రమే మానవ సంబంధాన్ని కొనసాగిస్తున్నారు ప్రతిరోజు ఒకరితో మనం కలిసి ఉంటే మనకు వారు ఏ విధంగా ఉపయోగపడతారు అనే ఆలోచన సమాజంలో పెరిగిపోయింది, చివరికి కుటుంబ సభ్యుల అనుబంధాలు కూడా ఆర్థిక సంబంధాలుగా మారిపోవడం చాలా బాధాకరం, ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు కుటుంబ సభ్యులందరూ కలిసి ఉండేవారు ఆ కుటుంబంలో ఉండే పెద్దవారు కుటుంబ సభ్యులకు వ్యక్తిత్వ వికాస బోధన చేసేవారు, వారి ప్రవర్తన చూసి పిల్లలు కూడా నేర్చుకునేవారు, నేటి ఆధునిక యుగంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. సోషల్ మీడియ ప్రభావానికి లోనై ప్రజలు భౌతికంగా మాట్లాడటం మానేసి వారి హావభావాలకు వేదికగా సోషల్ మీడియాను ఉపయోగించుకుంటున్నారు, బాల్యంలోనే విద్యార్థులకు నైతిక విలువలు,మానవ సంబంధాలు, ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు బోధించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పైన ఉన్నది, వీటిని విద్యా విధానంలో చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది, విద్యార్థులను యువకులను ధనార్జక యంత్రాలుగా కాక మానవీయత కలిగిన వారుగా, మంచి పౌరులుగా రూపొందించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నది. ఇదే రేపటి తరానికి మార్గదర్శకమవుతుంది

# యాడికి లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







యాడికి, మార్చి 29 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రుద్రమ నాయుడు మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమం కోసం నాడు స్వర్గీయ నట సార్వభౌముడు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం శ్రీ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే 1983 జనవరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అద్భుతమైన విజయాన్ని సాధించారని, అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు ఇచ్చిన మొట్టమొదటి నాయకుడని, ఆయన మార్గంలోనే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం పార్టీని ఉన్నత స్థానంలోకి తీసుకు వెళ్లారని, తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ స్థిరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరంపురం నీలకంత, గుండా నారాయణస్వామి, రవి కుమార్ రెడ్డి, కోడూరు నీలకంఠారెడ్డి, తాంద్ర విక్రమ్, నరసింహ చౌదరి, వెలిగండ్ల నారాయణ, తిరు, చిట్టెం చంద్రశేఖర్ రెడ్డి, సుభాన్, పామిశెట్టి గోపి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# గుమ్మేపల్లిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శింగనమల, మార్చి 29 (అనంత ప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింగనమల నియోజకవర్గం బండారు శ్రావణ శ్రీ ఆదేశానుసారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి.మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి అవుతుందని కానీ తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ స్థిరంగా ఉందని ఇప్పుడు నారా చంద్రబాబునాయుడు మరియు నారా లోకేష్ గారు పార్టీని ముందుకు నడిపిస్తున్నారని ఆయన కొరియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దండు విజయ్ కుమార్ దేగల శ్రీనివాసులు కొయగూరపెద్దన్న గుమ్మేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి మల్లికార్జున ఎర్రి స్వామి ఓబుళపతి లక్ష్మయ్య వడ్డే రామాంజనేయులు టి రామ్మూర్తి డి ఓబుళపతి డి శివయ్య రామాంజనేయులు బెస్తరంగయ్య శ్రీనివాస్ ఆచారి



బ్రహ్మయ్య చారి పకీరప్ప చాకలి బాలన్న బెస్త సూర్యనారాయణ రంగనాయకులు ఓబులేసు నాగేంద్ర దేగల రమేష్ భరత్ మధు వడ్డే రాందాస్ వడ్డే బాలరాజు బెస్త ఈశ్వరయ్య గండే శ్రీనివాసులు పెద్ద ఓబయ్య బెస్త రామచంద్ర పూలు కుంట నారాయణస్వామి ఆదిరెడ్డి మౌలాలి కొండారెడ్డి నరేంద్ర బాల బ్రహ్మాచారి రోశయ్య పెద్ద పుల్లయ్య గజ్జి నల్లప్ప బండి నాగేంద్ర వెంకటేష్ దేగల హరి దేగల కిరణ్ తోట ఓబులేసు హేమంత్ కురుబ ప్రకాష్ తదితరులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా టీడీపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు

కళ్యాణదుర్గం, మార్చి 29 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం శాసనసభ్యులు గౌ" శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనల మేరకు తేది.29-03-2025 ఉదయం శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో టీడీపీ 43వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా టీడీపీ పసుపు జెండాను ఎగుర వేసారు. అనంతరం పార్టీ ఘన చరిత్ర గురుంచి వివరించారు. 1982 మార్చి 29వ తేదిన స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు అతి సాధారణంగా టీడీపీని స్థాపించారు. ఆవిదంగా ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ కోట్లాది మంది ప్రజలలో చెరగని ముద్ర వేసింది. ఇప్పటికి నవ యవ్వన యువకుడిల రాజకీయ రణరంగంలో రాజీలేని పోరాటాలకు వేదికయిందని వివరించారు. విజనరి నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ" శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దార్శనికతను తెలియజేసారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే గౌ" శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారి అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, ఆయన సొంత నిధులతో



చేపట్టిన సేవాకార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు మారుతి కుమార్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, కురుబ సంగం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ చిత్తయ్య, హనుమంతు, పోస్టు కిష్టయ్య, తలారి చంద్రమౌళి, నాగిరెడ్డి, వెంకటేషులు, రమేష్, పాఠశాల కమిటీ ఛైర్మన్ శివచిత్త, డీలర్ బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ కోటి, శంకర, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పల్లికేష్, పంచాగం చిత్తయ్య, టైలర్ శివ, శివారెడ్డి, ఆంజనే-యులు, బ్రాహ్మయ్య, కురుబ రమేష్,

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

అనంతపురం, మార్చి 29 (అనంత ప్రభ)

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కొవూర్ నగర్ నిమ్రా మసీదులో నగర మేయర్ మహమ్మద్ వసీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈహా



కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# గాయపడిన ఆశ వర్కర్ కు 85 వేల రూపాయలు ఆర్థిక సహాయం

శింగనమల, మార్చి 29 (అనంత ప్రభ)

సింగనమల మండల మండల గోవిందరాయుల పేట గ్రామ సమీపంలో గత నెల రోజుల క్రితం ద్విచక్ర వాహనం నుంచి అదుపుతప్పి ప్రమాదవశాత్తు గాయపడిన సింగనమల గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కు తరిమెల పి హెచ్ సి తరపున 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ శంకర్ నాయక్ సి హెచ్ ఓ దివ్య సైలజ తిరుపాలమ్మ మరియు సింగనమల బెస్త సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు

తరిమెల పి హెచ్ సి డాక్టర్ శంకర్ నాయక్ మరియు మండల ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన ఆశ వర్కర్ ను పరామర్శించారు



అలాగే వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు ఎలా ఉండాలో సూచించారు అనంతరం త్వరగా కోలుకొని తమ సేవలు ప్రజలకు ఆశా వర్కర్ గా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తరిమెల పి హెచ్ సి శంకర్ నాయక్ ఈ హెచ్ ఓ దివ్య శైలజ తిరుపాలమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నవోదయ ఫలితాల్లో స్థానిక విద్యార్థుల విజయకేతనం



ఉరవకొండ, మార్చి29 (అనంత ప్రభ)

ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పట్టణానికి చెందినముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపించి, నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం పొందే అర్హత సాధించారు. స్థానిక పాఠశాలలో చదువుతున్న కుంకుమ యశశ్విని (9వ తరగతి), పల్లా రాహిత్ కుమార్ మరియు సాదు నిఖిల్ కుమార్ (6వ తరగతి) లు నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక కావడం గర్వకారణంగా మారింది. ఈ ముగ్గురు విద్యార్థులు ప్రతిభా స్టడీ సర్కిల్ లో శిక్షణ తీసుకొని ఈ విజయాన్ని సాధించారని, వారి కృషికి, దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల సహాయానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కోచింగ్ మాస్టారు ఎస్. వేంకటరమణ మాట్లాడుతూ, "విద్యార్థుల కృషి, పట్టుదల, మరియు క్రమశిక్షణ వల్లే ఈ ఫలితం సాధ్యమైంది. ప్రతిభ గల విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం ఇస్తే, మరిన్ని విజయాలు సాధించవచ్చు" అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ ముగ్గురు నవోదయ విద్యార్థుల విజయంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తవ-ంవుతున్నాయి.

## ఘనంగా తేదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఉరవకొండ, మార్చి 29 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు నందమూరి తారక రామారావు. ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తోంది అని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి, మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీ సుంకరత్నమ్మ, కన్వీనర్ విజయభాస్కర్, టిడిపి నాయకులు సినిమా రామాంజనేయులు, మీనుగ రామాంజనేయులు, నాగరాజు, ప్యారం కేశవ్, వ్యాసాపురం సర్పంచ్ సీతారాముడు, మోపిడి గోవిందు, వరప్రసాద్, ఇతర నేతలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంత్యక్రియ మట్టి ఖర్చులకు 10,000 ఆర్థిక సహాయం!




ఉరవకొండ, మార్చి 29 (అనంత ప్రభ)

ఉరవకొండ టిడిపిటిడిపి సీనియర్ నాయకుడు హోటల్ కరబసి కొడుకు అయినటువంటి అనిల్ స్వర్గస్తులయ్యారు

వారి ఆత్మ శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ

పయ్యావుల శ్రీనివాసులు అన్న సహకారంతో వారి మట్టి ఖర్చులకు టిడిపి పార్టీ తరపున 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## ఉగాది పర్వదిన శుభాకాంక్షలు......



ఉరవకొండ, మార్చి 29 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గం ప్రజలందరికీ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వైశివరామిరెడ్డి , వైఎస్ఆర్సిపి యువనేత వైభీమారెడ్డి విశ్వావసు తెలుగు సంవత్సరాది (ఉగాది) పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు మాత్రమే జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ ఉగాది అని రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు వాకిలన్నీ పండగ శోభాయమానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని పండగ సందర్భంగా బంధువులు, మిత్రులు, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి, మంచి దిగుబడితో పాటు రాబడి వచ్చి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు హృదయపూర్వకంగా తెలియజేశారు

## శింగనమల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవం



శింగనమల, మార్చి 29 (అనంత ప్రభ)

శింగనమల మండల కేంద్రంలో శింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మరియు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఆదినారాయణ మాట్లాడుతూ.... తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అంటూ... అన్న స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ... దార్శనిక నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయకత్వంలో మహోజ్వల శక్తిగా ఎదిగి, 43 ఏళ్లుగా బడుగు, బలహీనవర్గాల్లో రాజకీయ చైతన్యం కలిగిస్తూ.. తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ.. మహోజ్వల శక్తిగా ప్రజ్వరిల్లుతూ... తెలుగు జాతి కీర్తిని దశదిశలా చాటుతున్న సందర్భంగా..టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షు తెలిపారు ఈ కార్యక్రమంలో సి వెంకటేష్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ, తెలుగు యువత శింగనమల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, శంకర్ నారాయణ, మహేష్ యాదవ్, జడేజా డీలర్లు మసూద్ వలి సత్యనారాయణ శివ, గంగరాజు అంకన్న బోడగాని దొడ్డి నారాయణ, ఐ టి డి పి చాంపియన్ మునీంద్ర, విజయ్ బోయ నరేష్ కాయల శివశంకర్, నన్నే సాబ్, అంకన్న, అక్బర్ వలి తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ ఆవిర్భావం రాజకీయ ప్రభంజనం ..ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.




శింగనమల, మార్చి 29 (అనంత ప్రభ)

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుక్కరాయ-సముద్రం మండలం,నీలారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గజమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు.టీడీపీ జెండా ను ఎగురావేశారు.టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆ తర్వాత కార్యకర్తలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.నియోజకవర్గ పరిధిలోని సీనియర్ టీడీపీ నాయకులు కు శాలువ కప్పి,సత్కరించారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.మాట్లాడుతూ మహా నాయకుడు ఎన్టీఆర్ గొప్ప సంకల్పంతో ఊపిరి పోసుకొని,తెలుగు ప్రజల నాడీ గా మారిన తెలుగుదేశం పార్టీలో కోటి మంది పైగా టీడీపీ కుటుంబ సభ్యులు గా చంద్రబాబు లోకేష్ సారధ్యంలో దేశంలో ఏ పార్టీ కి లేనంత సభ్యత్వాలు ఉండటం సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో టీడీపీ పార్టీ దేశంలోనే పెద్ద పార్టీ గా ఉంటుందని అన్నారు. 43 ఏళ్లుగా 4 దశాబ్దాలు పైగా భారత రాజకీయ చరిత్రలో ప్రభావితం చేస్తూ .ఎన్టీఆర్, చంద్రబాబు ,లోకేష్ నాయకత్వం లో మార్గనిర్దేశం లో ప్రజాదరణ తో సాగుతోందని తెలిపారు.

## వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో"సివిల్ రైట్స్ డే"



అనంతపురం, మార్చి 29 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో"సివిల్ రైట్స్ డే" నీ గ్రామ సర్పంచ్ మల్లెల జగదీశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి స్వేచ్ఛ ,సమానత్వం, సౌభ్రతత్వం, మరియు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, సంక్రమించబడినవి. ప్రతి పౌరుడు చట్టబద్ధంగా జీవించి తమ హక్కులను వినియోగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా గౌరవ తహసిల్దార్ మాట్లాడుతూ సమాజంలో పౌరులందరూ సమానమే ఎలాంటి తారతమ్యం లేకుండా లింగ వివక్షత లేకుండా, కులవ్యక్షిత లేకుండా జీవించాలని రాజ్యాంగం కల్పించిన చట్టాల పట్ల విధేయత కలిగి ఉండాలని తెలియజేశారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీల పట్ల గౌరవభావంతోను, ఎలాంటి కుల మత , భేదాలు లేకుండా కలిగి ఉండాలని తెలియజేశాడు, ఎస్సీ ఎస్టీల పట్ల దురుసుగా ప్రవహించినట్లయితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ద్వారా శిక్షకు గురి అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ అస్వార్థ నారాయణ, వీఆర్వో సురేంద్ర, మెడికల్ ఆఫీసర్ మారుతి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ధనుంజయ ,నాగరాజు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆరోగ్య కార్యకర్తలు ఇందిరమ్మ పావని అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు బండారు సురేష్ బాబు, స్టోర్ డీలర్ సాకే నరసింహులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం..



పామిడి, మార్చి 29 (అనంత ప్రభ)

పామిడి పట్టణము నందు స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్ల మధ్య సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు నటసామ్రాట్ నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ తెలుగుదేశం పార్టీ నిజంగా చరిత్ర సృష్టించిన పార్టీయే అని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుస్తూ క్రమశిక్షణతో పరిపాలను కొనసాగిస్తున్నామని, నిరుపేదలకు పట్టెడు అన్నం పెట్టిన రోజే నిజమైన స్వతంత్రమని ఇది అన్నగారి లక్ష్యమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ క్రమశిక్షణకు మారుపేరు అయినటువంటి నేటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే నిరుపేదలకు భోజనం అందిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ 42వ ఏట నుండి 43వ ఏటా అడుగు పెట్టడం జరిగిందని, ఈ సందర్భంగా పామిడి పట్టణంలోని గ్రామపంచాయతీ నందు కార్మికులకు దుస్తులను అందజేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కార్యకర్తలందరూ క్షేత్రస్థాయిలో పని చేస్తున్నామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి ఎంపీడీవో తేజోజ్ఞ, పట్టణ ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మండల కన్వీనర్ ముసలి రెడ్డి, పట్టణ కన్వీనర్ శివ, బొమ్మ మోహన్, జింకల రామకృష్ణ, కొట్టం మాలిక్, దాదా కలందర్, బాబా వలి,భాష, ఖాదర్ భాష మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## సరస్వతి విద్యా మందిరములో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఉగాది ఉత్సవం..



పామిడి, మార్చి 29 (అనంత ప్రభ)

పామిడి మండల కేంద్రంలోని సరస్వతి విద్యా మందిరంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘంఉగాది ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి స్వయం సేవకులు హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రఘువీర్,జగదీష్, అనంతపురం ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ ఉగాది ఉత్సవం గురించి మార్గదర్శనం చేశారు. మన హిందువులకి ఉగాది తోనే నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. మన కాల గణనం నూతన సంవత్సరం ఈరోజు నుంచే ప్రారంభమవుతుంది.వసంత రుతువు ఈరోజు నుంచే ప్రారంభమవుతుంది, మనకునూతన సంవత్సరం ఉగాది పండుగ నుంచి ప్రారంభమవుతుంది శ్రీరాముని యొక్క పట్టాభిషేకం ఉగాది రోజునే ప్రారంభమైందిఆర్ఎస్ఎస్ ను ప్రారంభం చేసినటువంటి డాక్టర్ జి ఉగాది రోజున జన్మించారు.అందుకు స్వయం సేవకులకు ఇది ఒక ప్రత్యేక దినము యుదుష్టరని పట్టాభిషేకం కూడా ఉగాది రోజునే ప్రారంభమైందిశాలివాహనుడు శకులను సరిహద్దులు దాటించి నటువంటి రోజు కూడా ఉగాది కాబట్టి హిందువులకు ఎంతో ప్రత్యేకమైన రోజు ఈ రోజుఅదేవిధంగా ప్రకృతిలో మార్పు ఈరోజునే ప్రారంభమవుతుంది దీనితోపాటుగా ఉగాది పచ్చడి ఈ పండుగ యొక్క విశేషం జీవితంలో కష్టసుఖాలు సర్వసాధారణం కాబట్టిజీవితములో కష్టాలు వచ్చినా సుఖములు వచ్చినా తట్టుకున్నప్పుడే మన జీవితం విజయం సాధిస్తుంది మనసు కూడా ప్రశాంతంగా ఉంటుంది కేవలం సుఖాలకు మాత్రమే అలవాటు పడితే మన జీవితం కష్టాలను భరించలేదు కాబట్టి కష్టాలు వచ్చినప్పటికీ మనం తట్టుకున్నప్పుడే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది అందుకే ఉగాది పచ్చడిలో పులుపు కారం చేదు వగరు వీటితో కలిపి మనం సేవించడం జరుగుతుందిడాక్టర్ జి 1925వ సంవత్సరం రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ప్రారంభించడం జరిగింది.

## సింగనమల నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు



కూడేరు, మార్చి 29 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గ ప్రజలకు,యావత్ ప్రజానీకానికి, అధికారులకు, కూటమి ప్రభుత్వ నాయకులకు, జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు,వీర మహిళలకు అందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు.అలాగే ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు మరియు యువ నాయకులు తోట రామ్మోహన్.ఈ పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర,సోదరీమణులు అందరి కుటుంబాల్లో శాంతి,సంతోషం,ఐశ్వర్యం కలగాలని అల్లాహ్ దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు జనసేన తోట ఓబులేసు తెలియజేశారు

## మాజీ డిప్యూటీ సీఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు..



పామిడి, మార్చి 29 (అనంత ప్రభ)

పామిడి మండలానికి చెందినటువంటి వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు శనివారం రోజున అనంతపురం జిల్లా వైయస్సార్సీపి ఇన్చార్జ్ అనంత వెంకట్రామిరెడ్డి నివాసంలో వైయస్సార్సీపి మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష ని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం జిల్లా రాజకీయాలు, పార్టీ బలోపేతానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, రాబోయే రోజుల్లో జగనన్నని సీఎం చేసుకోవాలనే వారి యొక్క ముఖ్య ఉద్దేశమని, పార్టీ అభివృద్ధి కొరకే ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి మీసాల బొట్టు రామచంద్ర, వంకరాజుకాలువ సర్పంచ్ నరసింహ, బి బి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాకే ఓబులేసు, కొండాపురం కాసిం,బోరు పుల్లయ్య, వాటర్ ప్లాంట్ సుధాకర్, ముఖ్య నాయకులు కలవడం జరిగింది..

## కార్పొరేట్ విద్యా దోపిడి వైద్యం దోపిడి అరికట్టాలి : పామిడి సాకే ఓబులేసు..




అనంతపురం, మార్చి 29 (అనంత ప్రభ)

భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు స్థానిక కార్యాలయం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రైవేటు కార్పొరేట్ వ్యవస్థలు ఒకవైపు విద్యా దోపిడి మరోవైపు అనారోగ్యంతో ప్రజలు హాస్పిటల్స్ కు పోతే వైద్యం పేరుతో దోపిడీ చేసి పేద ప్రజలను ఆర్థికంగా దెబ్బతిస్తున్నారని ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న లైసెన్స్ లేని హాస్పిటల్స్ రద్దు చేయాలని,ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఈ రెండు విషయాల పైన దృష్టి పెట్టి పేద ప్రజల్ని రక్షించాలని,నిరుపేద కుటుంబాల వారికి గ్రామస్థాయిలో మూడు 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టాలని, పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఇళ్ల నిర్మాణం కోసం అందించాలని గ్రామస్థాయిలో భూములేని బడుగు బలహీన వర్గాలకు రెండు ఎకరాల చొప్పున భూమి అందించాలని,అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్నికి డిమాండ్ చేస్తూ పత్రికల ద్వారా తెలియజేస్తున్నాం..

## అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య



ఆత్మకూరు, మార్చి29 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని సనప గ్రామ నందు శనివారం రోజున యువ రైతు వినోద్ వయసు( 29) సాయంకాల సమయంలో అప్పల బాధ తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందిన వారు తెలియజేశారు

AP 4PG 30 03 2025 SUNDAY qxp_Layout 1 29-03-2025 10:51 PM Page 3



# అనారోగ్యంతో మృతి చెందిన చోళసముద్రం ఎంపీటీసీ



కుడేరు, మార్చి 29 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామానికి చెందిన తగ్గుపర్తి కురుబ సొంటెల నాగభూషణ , చోళసముద్రం గ్రామపంచాయతీ ఎంపీటీసీ ఇటీవల అనారోగ్య పరిస్థితుల గత వారం రోజులుగా అనంతపురం ప్రభుత్వాసుపత్రి నందు చికిత్స పొందుతూ శనివారం రోజున మృతి చెందారు. చోళ సముద్రం పంచాయతీ నందు ఎంపీటీసీ (ప్రజా ప్రతినిధి) గా ఎన్నికైన నాటి నుండి మూడున్నర సంవత్సరాలు సుదీర్ఘంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామపంచాయతీ లోని సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తూ ప్రజలకు సేవలను అందిస్తూ అందరికీ ఆదర్శ మైన ఎంపీటీసీ నాగభూషణ ప్రజల మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వైసిపి పార్టీకి తీరని లోటుని ప్రజలు బాధను వ్యక్తం చేశారు.

# వడదెబ్బతో ఏ ఒక్కరూ మరణించకూడదు

ఉరవకొండ, మార్చి 29 (అనంత ప్రభ)
రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక వెల్లడిఉరవకొండ మండలంలోని గ్రామాలలో ఏ ఒక్కరూ వడదెబ్బతో మరియు జ్వరంతో మరణించకూడదని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ శనివారం నాడు ఉదయం 10 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన వైద్య ఆరోగ్య సిబ్బంది సమీక్ష సమావేశంలో హెచ్చరించారు ఈ సమావేశంలో పాల్గొన్న ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ సామాన్యంగా మనకు వచ్చే జ్వరాలు వైరస్ వలన బ్యాక్టీరియా వలన లేదా పరానా జీవుల వలన వస్తాయి అని వీటి గురించి మన అవగాహన కలిగి ఉండి తగిన జాగ్రత్తలు వహించినట్లయితే సులభంగా మలేరియా డెంగ్యూ మెదడువాపు చికెన్ గునియా ఫైలేరియా వ్యాధులను నివారించవచ్చునని ముఖ్యంగా వ్యాధులు రాకముందే నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆర్థిక భారం తగ్గించిన వారమవుతామన్నారు దోమ కాటు నుంచి ప్రజలను కాపాడానికే జాగ్రత్త వహిద్దాం దోమల నుండి కాపాడుకుందాం అంటూ కడప జోన్ ప్రాంతీయ మలేరియా అధికారి డాక్టర్ కే లక్ష్మానాయక్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముద్రించిన కరపత్రాలను శనివారం నాడు



సిబ్బందికి గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేస్తూ ప్రజలకు అవగాహన కలిగించడానికి కరపత్రాలను పంపిణీ చేయాలని కోదండరాం రెడ్డి విజ్ఞప్తి చేశారు గ్రామాలలో నీరు నిల్వ ఉంచిన తొట్లు మరియు ఇతర పాత్రలు మూసి ఉంచేలాగున మహిళలకు అవగాహన కల్పించాలన్నారు గ్రామాలలో నీటి కుళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు తప్పనిసరిగా వాడాలన్నారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో తరచూ సిబ్బంది పర్యటించాలన్నారు ఈ సమావేశంలో మండల ఆరోగ్య విస్తరణాధికారి వి నాగ రంగయ్య హెల్త్ సూపర్వైజర్లు శేఖరు స్వర్ణలత వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 42 వసంతాలు పూర్తిచేసుకున్న తెలుగుదేశం పార్టీ



ఉరవకొండ, మార్చి 29 (అనంత ప్రభ)
మహా నాయకుడు ఎన్టీఆర్ గారి గొప్ప సంకల్పంతో ఊపిరి పోసుకొని తెలుగుప్రజలనాడిగా మారింది తెలుగుదేశం పార్టీ. చంద్రబాబు గారి సారథ్యంలో ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతీక గా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ 42 వసంతాలు పూర్తిచేసుకున్న తరుణం ఇది. మన ఉరవకొండ లో ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఇందులో బీజేపీ నాయకులు దగ్గుపాటి శ్రీరాములు, బీజేపీ నాయకులు , దగ్గుపాటి సౌభాగ్య బీజేపీ ,టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమగ్ర ఎరువుల యాజమాన్యం పై శిక్షణా కార్యక్రమం

కుడేరు, మార్చి 29 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కమ్మూరు రైతు సేవా కేంద్రము లో శనివారం రోజున గ్రామ రైతులకు భూసార కేంద్రం, వ్యవసాయ అధికారి శ్రీనాథ రెడ్డి ఆధ్వర్యం లో మట్టి పరీక్షల ఆధారంగా ఏవిధంగా సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి అను అంశం మీద శిక్షణా కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారి వివరణ ఇస్తూ గారు ఈ శిక్షణా కార్యక్రమాలు కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖల అమలవుతున్న భూ సార పరిరక్షణ పథకం లో భాగంగా జరుగుతున్నాయని రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఆరుతడి పంటలకు 3 సంవత్సరాలకు ఒకసారి, నీటి వసతితో పండే పంట భూములకు ప్రతి 3 పంటలకు ఒకసారి ఖచ్చితంగా మట్టి పరీక్షలు చేయించాలని తెలిపారు.
అలాగే ఈ మట్టి పరీక్షల కోసం మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి ,ఎక్కడ సేకరించకూడదు, మట్టి నమూనాలు సేకరించడం లో ఏ జాగ్రత్తలు పాటించాలి మొదలగు విషయాలను తెలియచేసారు.
ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం సుమారు 37000 కోట్ల రూపాయలను రసాయనిక ఎరువులను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు కేటాయించిందని తెలిపారు.
రైతులు అన్ని పంటలకు వాడే యూరియా అసలు ధర సుమారు
1416.50/- రూపాయలు కానీ కేంద్ర ప్రభుత్వం 1150/-రూపాయలు ప్రతి బ్యాగు మీద సబ్సిడీ ఇస్తూ చిన్న సన్నకారు రైతులను దృష్టిలో వుంచుకొని కేవలం 266.50 రూపాయల యూరియా సంచిని అందచేస్తున్నది. కానీ చవకగావుందని రైతులు యూరియాను కావలసిన మోతాదు కన్నా అధికంగా



వాడటం వల్ల అలాగే కాంప్లెక్స్ ఎరువులు వాడవలసిన మోతాదు మించి వాడటం వల్ల చీడ పీడల సమస్యలు, భూములు
నిస్సారం కావడమే కాక దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు నష్టపోవడ మే కాక తీవ్ర వాతావరణ మార్పులకు కూడా దారితీసి వ్యవసాయ రంగం దెబ్బ తింటుందని, కాబట్టి రైతులు శాస్త్రీయంగా ఆలోచించి మట్టి పరీక్షల ఆధారంగానే సమగ్ర ఎరువుల
యాజమాన్యం విధానాలు అవలంభించి తద్వారా సుస్థిర దిగుబడులు సాధించాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో
మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఎంపీఈఓ రమాదేవి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరు, మార్చి 29 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రం నందు రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీత ఆదేశాల మేరకు బాలాజీ సూచన మేరకు ఆత్మకూరు తెదేపా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్,చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్ల లను పంచి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 1982 మార్చి29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందిన నాయకుడు, తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారు. అటు రాజకీయరంగాల్లో కాకుండా వెండితెరపై రాముడిగా, కృష్ణుడిగా, వెంకటేశ్వరుడిగా, రాజకు మారుడిగా,వివిధ పాత్రల్లో అగ్ర కథానాయకుడిగా ప్రజల్లో తగిన గుర్తింపు దగ్గ నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. టిడిపి అధికారంలోకి రాగా నే ఇల్లు లేని నిరుపేదలకు ఎన్టీఆర్ పక్కా గృహాన్ని చేపట్టారు.అంతేకాకుండా అన్న నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలె దేశానికి మార్గదర్శక నిలుస్తున్నాయని గుర్తు చేశారు, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల కోసం గురుకుల వసతిగృహాలు, మండలాల వ్యవస్థ, స్థానికసంస్థల్లో 33 శాతం, రిజర్వేషన్ తో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చారు.



అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, (మాజీ మంత్రి) ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా అభివృద్ధ వైపు అడుగులు వేయడానికి కృషి చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని వారు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు యువత గడుపుటీ నారాయణస్వామి, మాజీ కన్వీనర్ లో మనోరంజని, అనుమప్ప చౌదరి, పలమల సూరి నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శశాంక్ బాబు,రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, వాల్మీకి కందల ఓబుల పతి, రాష్ట్రం నాయి బ్రాహ్మల ఆనందు, ఆత్మకూరు మండలం గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య, తెలుగు అధ్యక్షుడు అంకె ఆనందు, ఎస్టీ సెల్ కేశవ, అక్కులన్న, గాలి నరసింహుడు, తిప్పే స్వామి, మూడిళ్ల ఆజప్ప, ఎస్సీ మల్లన్న, పెద్ద పోతన్న, పుట్టే నరసింహులు, సుధాకర్, మైనార్టీ సంఘం చికెను వలి, బాబా గ్యాస్ శ్రీనివాసులు, మజ్జిగ అశోక, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు









## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు
తలకాయ మాంసం – అరకిలో
ఉల్లిపాయ – ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు – రెండు స్పూన్లు
కారం – ఒక స్పూను
పసుపు – ఒక స్పూను
గరం మసాలా – ఒక స్పూను
కొత్తమీరు తరుగు – నాలుగు స్పూనులు
ధనియాల పొడి – ఒక స్పూను
ఉప్పు – రుచికి సరిపడా
కొబ్బరి తురుము – ఒక స్పూను
మిరియాల పొడి – అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)


తయారీలో ఇలా
1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.



ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.
ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..

ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.
వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూస్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.
అదే విధంగా, దుమ్మని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.
తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.
ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.
మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.


కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు – రెండు కప్పులు
పంచదార – 200 గ్రాములు
కోవా – అర కప్పు
నెయ్యి – రెండు స్పూనులు
యాలకుల పొడి – ఒక టీస్పూను
జీడిపప్పులు – నాలుగు
కిస్‌మిస్‌లు – ఎనిమిది

తయారీ ఇలా
1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెల్లి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...
పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ఎ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

# యంగ్ బ్యూటీలకు కాజల్ అగర్వాల్ ఛాలెంజ్.. లేట్ వయస్సులోనూ ఇలా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తెలుగు ప్రేక్షకులను ఎంతలా అలరించిందో తెలిసిందే. దాదాపు 20 ఏళ్ల పాటు చలన చిత్ర పరిశ్రమలో యాక్టివ్ గా కనిపిస్తోంది. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే వస్తోంది. 'లక్ష్మి కళ్యాణం', 'చందమామ' వంటి చిత్రాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రాలతోనే ఆడియెన్స్ నుంచి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. తన టాలెంట్ తో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చింది. కాజల్ అగర్వాల్ ముంబైలో పుట్టి పెరిగినప్పటికీ టాలీవుడ్ చిత్రాలతోనే మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మహారాష్ట్రలోని బాంబే పట్టణంలో ఈ బ్యూటీ 1985 జూన్ 19న జన్మించింది. వాళ్ల తండ్రి విజయ్ అగర్వాల్ బిజినెస్ మ్యాన్ కావడం విశేషం. ఇక కాజల్ అగర్వాల్ కు తన పొలికలతోనే ఉన్న చెల్లి నిషా అగర్వాల్ కూడా ఉన్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె కూడా తెలుగులో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది.

ఇదిలా ఉంటే.. కాజల్ అగర్వాల్ టాలీవుడ్ లోనే కాదు సౌత్ లోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగిన సంగతి తెలిసిందే. ఆమె నటనకు దక్షిణాది ఆడియెన్స్ ఎంతో ఫిదా అయ్యారు. టాలీవుడ్ లోని స్టార్ హీరోలు ప్రభాస్, అల్లు అర్జున్, రామ్ చరణ్, రవితేజ, రానా దగ్గుబాటి... మెగా స్టార్ చిరంజీవితోనూ కూడా నటించే ఛాన్స్ దక్కించుకుంది. బడా హీరోలకు ధీటుగా నటించి మెప్పించింది. తెలుగులోనే కాకుండా కోలీవుడ్, బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ అలరిస్తోంది. అయితే, కాజల్ అగర్వాల్ వరుస సినిమాలతో ఓవైపు ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా కనిపిస్తోంది. తన ఫ్యాన్స్ కు ఎప్పుడూ టచ్ లోనే ఉంటూ తన గురించిన అప్డేట్స్ ను అందిస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే స్టన్నింగ్ లుక్ లో మెరుస్తూ మైండ్ బ్లాక్ చేస్తోంది. లేట్ వయస్సుల్లోనూ ఈ హీరోయిన్ గ్లామర్ మెరుపులు మెరిపిస్తోంది. కాగా తాజాగా తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకుంది. కాజల్ అగర్వాల్ తన లేటెస్ట్ ఫొటోషూట్ తో ఆకట్టుకుంటోంది. బాడీ టైట్ ఫిట్ డ్రెస్ లో గ్లామర్ ను వెదజల్లింది. యంగ్ లుక్ తో స్లిమ్ ఫిట్ అందంతో మైమరిపించింది. అయితే కాజల్ అగర్వాల్ నాలుగు పదుల వయస్సులోనూ ఇంత బ్యూటీఫుల్ లుక్ లో మెరుస్తుండటంతో అభిమానులు పొగడ్తలతో ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇక తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను లైక్స్, కామెంట్లతో నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు.

అయితే, కాజల్ అగర్వాల్ 2020లోనే తన స్నేహితుడైన గౌతమ్ కిచ్లును పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత కొడుకు నీల్ కిచ్లుకు జన్మనిచ్చి తల్లిగా ప్రమోషన్ పొందింది. కాగా, తన పెళ్లి, ప్రెగ్నెసి తర్వాత కాజల్ రూపసౌందర్యం కాస్తా మారిపోయింది. దీంతో కాజల్ మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి వచ్చింది. అయితే ప్రస్తుతం తన లేటెస్ట్ ఫొటోషూట్ తో వింటేజ్ లుక్ లో మెరియడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఆమె గ్లామర్ మెరుపులకు ఫిదా అవుతున్నారు. ఇక కాజల్ అగర్వాల్ చివరిగా 'ఇండియన్ 2' చిత్రంతో అలరించింది. ప్రస్తుతం 'సికందర్', మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు ఇండియన్ 3, ది ఇండియా స్టోరీ వంటి చిత్రాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది

# సినిమా

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ భారీ పౌరాణికం.. ఇండియన్ హిస్టరీలో రానటువంటి మూవీకి ప్లాన్.. నాగవంశీ



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ దర్శకుల్లో అంతా పాన్ ఇండియా సినిమా వైపు వెళుతున్నారు కానీ ఎప్పుడో వరల్డ్ క్లాస్ థాట్ ప్రాసెస్ తో సినిమాలు చేసిన దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాత్రం ఇప్పటికీ వెనుకబడి ఉండడం అనేది తన అభిమానులకి కొంచెం ఇబ్బందికర అంశమే అనిక్ చెప్పక తప్పదు. కాగా త్రివిక్రమ్, రాజమౌళి అలానే సుకుమార్ ఈ ముగ్గురూ తెలుగు సినిమా దగ్గర వేసుకున్న ముద్ర వేరు. ముగ్గురూ సెపరేట్ లీగ్ తో తమ మార్క్ సినిమాలు తీసి అలరించారు. ఇక ముగ్గురలో రాజమౌళి త్రివిక్రమ్ నడుమ కొన్ని అంశాలు కలుస్తాయి. ఇద్దరికీ చరిత్ర కోసం ముఖ్యంగా మన పురాణాలు నుంచి ప్రేరణ చెందడం వారి సినిమాల్లో ఎన్నో సీన్స్ లో కనిపిస్తూ ఉంటాయి. అయితే రాజమౌళి ఇలా పలు హిస్టారికల్ సినిమాలు వాటిలో వాటి ఛాయలు పెట్టి చేశారు కానీ ఇంకా త్రివిక్రమ్ నుంచి ఇలాంటి సినిమాలు ఇంకా పడలేదు.

సో దీనితో గురూజీ నుంచి ఒక సరైన సినిమా ఎప్పుడు పడుతుందా అని చూస్తున్న వారికి మాత్రం త్రివిక్రమ్ ఇచ్చే సమాధానం మామూలు రీతిలో ఉండదు అని తన ఆస్థాన నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెబుతున్నారు. కాగా నాగవంశీ త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ తో ఇద్దరితో సినిమాలు ఉన్నాయి. కాగా ఈ ఇద్దరిలో ఒక సినిమా మాత్రం వచ్చాక మొత్తం ఇండియన్ సినిమా మాట్లాడుకునే రేంజ్ లో ఉంటుంది అని చెబుతున్నారు. కాగా పలు ఇతిహాస సినిమాలు ఇపుడు తక్కువ అవుతున్నాయి అనే ప్రశ్నకి త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్న సినిమా అయితే అసలు అటు రామాయణం, మహాభారతం లతో సంబంధం లేకుండా ఇపుడు వరకు రాని కొత్త సినిమాగా తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు.

దీనితో త్రివిక్రమ్ గేమ్ లోకి కొంచెం లేట్ గానే వస్తున్నప్పటికీ ఇండియన్ సినిమా దగ్గర దిమ్మ తిరిగిపోయే సినిమాతో రాబోతున్నారని చెప్పవచ్చు. కాగా త్రివిక్రమ్ కి మహారభారతం, రామాయణ ఇతిహాసాలపై ఉన్న పట్టు ఏ పాటిదో తన పాత ఇంటర్వ్యూలు చూస్తే తెలుస్తుంది.

అంత అవగాహనా ఉన్న త్రివిక్రమ్ మంచి క్లారిటీతో ఓ సినిమా చేస్తే దాని ఇంపాక్ట్ ఖచ్చితంగా మరో లెవెల్లో ఉంటుంది. సో తన నుంచి ఆ చిత్రం ఎపుడు వస్తుందో ఏ హీరోతో వస్తుందో అనేది ఇప్పుడుకి సస్పెన్స్ గానే నిలిచింది. సో వేచి చూడాలి ఈ ప్రాజెక్ట్ ఏంటి ఎవరితో అనేది. కాగా త్రివిక్రమ్ నుంచి గత ఏడాదిలో సూపర్ స్టార్ మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా వచ్చింది. ఆ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా స్టార్ట్ కావాల్సి ఉంది కానీ ఈ సినిమా ప్రస్తుతానికి హోల్డ్ లో ఉందట.

# షణ్ముఖ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ఎలాంటి వైద్య వసతులు లేని మారుమూల గ్రామంలో నిత్యం పూజలు చేసే ఉపాసకుడు విగాండ (చిరాగ్ జానీ) దంపతులకు ఆరు ముఖాలతో కురూపిగా ఉన్న కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడి ముఖం చూసిన వారాంత షాక్ గురవుతుంటారు. తన కుమారుడికి విగాండ షణ్ముఖ అని నామకరణం చేస్తాడు. తన కుమారుడు కూరుపి అవతారం నుంచి అందగాడుగా కావడానికి మాంత్రికుడు సలహాతో ఓ ప్రయత్నం చేస్తుంటాడు. ఇదిలా ఉండగా, కార్తీ (ఆది సాయికుమార్) పోలీస్ ఆఫీసర్. డ్రగ్స్ మాఫియాను పట్టుకొనేందుకు వెళ్లిన సమయంలో జరిగిన దాడిలో తన పిస్టల్ కోల్పోతాడు. ఇక కాలేజీలో లవర్ సారా (అవికా గోర్) క్రిమినాలజీపై రీసెర్చ్ చేసి.. అదృశ్యం అవుతున్న అమ్మాయిల ఆచూకీ కోసం ఆరా తీస్తుంటుంది. మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"

తన కుమారుడిని అందగాడిగా చేయడానికి విగాండ ఎలాంటి నేరాలకు పాల్పడ్డాడు? అమ్మాయిల అదృశ్యానికి విగాండకు ఎదైనా సంబంధం ఉందా? కార్తీ, సారా ఎందుకు విడిపోయారు? కార్తీ, సారా మధ్య మళ్లీ ప్రేమ చిగురించిందా? పొగొట్టుకొన్న తుపాకిని కార్తీ సంపాదించుకొన్నాడా? సారాను విగాండ మనుషులు కిడ్నాప్ చేసి ఏం చేశారు? ఈ కథలో శ్రీకాంత్, కౌశిక్ (కౌశిక్), వర్షిత (అరియానా గ్లోరి), కమల్ (ఆదిత్య ఓం) పాత్రలు ఏంటి? షణ్ముఖ చివరికి అందగాడుగా మారాడా? అనే ప్రశ్నలకు సమాధానమే షణ్ముఖ సినిమా కథ. ఆరు ముఖాలు ఉన్న కురూపి షణ్ముఖ జననంతో సినిమా కథ ఆసక్తిగా మొదలవుతుంది. అయితే షణ్ముఖను అందగాడుగా చేయాలనే తండ్రి విగాండ ప్రయత్నాలు ఏం విధంగా ఉంటాయనే క్యూరియాసిటీని దర్శకుడు క్రియేట్ చేశారు. కానీ కథను సామాజిక అంశాలు, డ్రగ్స్ యాక్టివిటీస్ వైపు మళ్లించడం వల్ల కథ ట్రాక్ తప్పిందా? అనే అనుమానం కలుగుతుంది. షణ్ముఖ ఎపిసోడ్ వరకు రకరకాల పాత్రలు, వారి మధ్య సన్నివేశాలు ప్రేక్షకుడిని గందరగోళానికి గురి చేస్తాయి. దర్శకుడు ఎంచుకొన్న స్క్రీన్ ప్లే కూడా కాంప్లికేటెడ్‌గా ఉండటంతో ఏం జరుగుతుందనే విషయం అర్థం కాదు. కానీ చివరి 20 నిమిషాలు కథను నడిపించిన విధానం దర్శకుడికి కథపై ఉన్న పట్టు ఏమిటో తెలుస్తుంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి"అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి" నటీనటుల విషయానికి వస్తే.. ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్‌గా తన పాత్రలో ఒదిగిపోయాడు. ఆ క్యారెక్టర్ తగినట్టుగా యాటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా చూపించాడు. కథలో వేరియేషన్స్ ఎక్కువగా ఉండటం.. అలాగే పాత్రలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల సోలోగా ఆది చేయడానికి స్కోప్ లేకపోయింది. అవిక గోర్ గ్లామర్‌తోపాటు ఫెర్ఫార్మెన్స్‌తో మెప్పించే ప్రయత్నం చేసింది. చిరాగ్ జానీ, ఆదిత్య ఓం తదితరులు ఫర్వాలేదనిపించారు. ఆరియానా గ్లోరి ఇతరులు అతిథి పాత్రలకే పరిమితమయ్యారు.

టెక్నికల్ విషయానికి వస్తే..ఈ సినిమాకు అసలు సిసలైన హీరో రవి బస్రూర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు సన్నివేశాలను బాగా ఎలివేట్ చేశాడు. చివరి 20 నిమిషాలు సినిమాలో రవి బస్రూర్ మార్క్ కనిపించింది. మిగితా సాంకేతిక అంశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తులసీరామ్ సాప్పని, రమేష్ యాదవ్, షణ్మగం సాప్పని అనుసరించిన ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో క్రియేట్ చేసిన సాంగ్ ఆకట్టుకొనేలా ఉంది.

కమర్షియల్ వాల్యూస్ కలిపి చేసిన డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. కథాపరంగా మంచి పాయింట్‌తో దర్శకుడు షణ్మగం చేసిన ప్రయత్నం బాగానే ఉంది. కథను బలమైన సన్నివేశాలుగా విడగొట్టడంలో, రాసుకోవడంలో సరిగా దృష్టిపెట్టాలేదా? అనిపిస్తుంది. సినిమా ఓపెనింగ్, క్లోజింగ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మధ్యలో వచ్చే సన్నివేశాలు, కథ, కథనాలు కొంత వీక్‌గా అనిపిస్తాయి. క్లైమాక్స్‌లో కంటెంట్ పరంగా, రవి బస్రూర్ మ్యూజిక్ పరంగా ఓ మ్యాజిక్ చేసే ప్రయత్నం అభినందనీయం. డివోషనల్ థ్రిల్లర్స్ చూడాలనే ఆసక్తి ఉన్నవారు షణ్ముఖ సినిమాను చూడొచ్చు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com